ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 191

మంగళవారం 14 జనవరి 2025 / చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ / HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD



పాఠకులకు ప్రకటన కర్తలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు **మకర సంక్రాంతి** శుభాకాంక్షలు

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆఫీస్‌కి మంగళవారం సెలవు. బుధవారం పేపర్ వెలువడదు. పునర్దర్శనం గురువారం

- చీఫ్ ఎడిటర్

# మరెక్కడా లేని విధంగా తెలంగాణ పథకాలు

## నాలుగు పథకాలకు 45 కోట్లు



- రైతు రుణం, ధాన్యం బోనస్ చారిత్రాత్మకం
- ప్రతీ స్కీమ్‌లో కన్ఫ్యూజ్ ఏమి లేదు
- సెంట్ భూమి లేనికి వారికి వర్తిస్తుంది
- ఇందిరమ్మ ఇండ్లపై స్పష్టత ఉంది
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, రోమింగ్‌న్యూస్: ప్రజా సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ కూడా తె లంగాణలో ఉన్నటువంటి వంటి పథకాలు లేవని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రైతు రుణం, ధాన్యం బోనస్ చారిత్రాత్మకమైన పథకాలు తెలంగాణ సర్కార్ ఇస్తుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసాకు 19 వేల కోట్ల రూపాయలు.. ఆత్మీయ

మిగతా 2 లో

## అనర్హులకు ఇళ్లు వస్తే కలెక్టర్లదే బాధ్యత

మంత్రి కోమటిరెడ్డి సున్నితంగా హెచ్చరిక

02



02

## జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన మోదీ

- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల
- టన్నెల్ నిర్మాణం కోసం రూ.2,500 కోట్లు ఖర్చు

## భారత్‌లో పెరుగుతున్న హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు



02



## పరిశ్రమల శాఖపై సీఎం రివ్యూ


హైదరాబాద్, రోమింగ్‌న్యూస్: జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆదివారం పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 21 నుంచి 23 వరకు ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌లో సీఎం బృందం పర్యటించనున్న నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులతో సీఎం చర్చించారు. తొలి ఏడాదిలో వచ్చిన పెట్టుబడులు, పురోగతి ఇతర అంశాలపై డిస్కస్ చేశారు. సమీక్షలో మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



03

## పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగించాలి

- ప్రభుత్వానికి కేసీఆర్ సూచనలు
- ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



02

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై మూడు కేసులు

హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన కరీంనగర్ పోలీసులు

## ట్రావెల్స్‌పై 300 కేసులు

సంక్రాంతి ముసుగులో నిబంధనల ఉల్లంఘన

02

నాలుగు రోజులుగా రవాణాశాఖ తనిఖీలు



## పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది



- పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది
- మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి

తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోందని అన్నారు.

03

## కమనీయం... గోదా కళ్యాణం!!

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో సోమవారం రాత్రి గోదా, రంగనాథుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాలు నెల రోజులుగా తిరుప్పావై పేరుతో జరుగుతున్నాయి అందులో భాగంగానే నారసింహుడిని పాండురంగనాథుడిగా, ఆండాల్ అమ్మవారిని గోదాదేవిగా రకరకాల పూలు, వజ్ర వైఢూర్యాలు, బంగారు ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్టింపజేసి కల్యాణ తంతును నిర్వహించారు. వేదపండితులు అర్చకుల వేద మంత్రాలలు.. మేళతాళాలు, సన్నాయి వాయిద్యాల హోరులో గోదా రంగనాథుల కల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు.





అధికార లాంఛనాలతో

## మంద జగన్నాథం అంత్యక్రియలు



హైదరాబాద్, రోమింగ్‌న్యూస్: నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జగన్నాథం అంత్యక్రియలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మందా జగన్నాథం.. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 22న

మిగతా 2 లో

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
14 జనవరి
2025





## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 13 :** హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కరీంనగర్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఓ న్యూస్ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తుండగా 35 మంది పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకున్నా రు. కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్ నుంచి కరీంనగర్ తీసు కెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారం కరీంనగర్ కలెక్ట రేట్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ సన్నద్ధతపై నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సంజయ్ మాట్లాడే సమయంలో.. ఆయన పక్కనే కూర్చున్న కౌశిక్‌రెడ్డి లేచి అభ్యంతరం తెలిపారు. 'ఈయనకు మైకు ఇవ్వొద్దు.. నువ్వు ఏ పార్టీవయా..?' అంటూ వేలెత్తి చూపిస్తూ మాటల దాడికి దిగారు. దీంతో డాక్టర్ సంజయ్ 'నీకేం సంబంధం.. నాది కాంగ్రెస్ పార్టీ.. నువ్వు కూర్చో' అన్నారు. ఈ క్రమంలో వాగ్వాదం పెరిగింది. ఒక దశలో సంజయ్ చేతిని కౌశిక్‌రెడ్డి తోసేశారు. అనంతరం కౌశిక్‌రెడ్డి పరుష పదజాలం వాడటంతో గొడవ పెద్దదై పరస్పరం తోసుకునే స్థాయికి చేరింది. అనూహ్య పరిణామానికి వేదికపై ఉన్న మంత్రులతో పాటు ప్రజాప్రతినిధులు నిర్ఘాంతపో యారు. పక్కనే ఉన్న రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యే లు మక్కాన్‌సింగ్, విజయ-రమణారావులు వారించే య త్నం చేసినా కౌశిక్‌రెడ్డి వినలేదు. పరిస్థితిని అదుపులో కి తెచ్చేందుకు పోలీసులు ఆయనను బలవంతంగా సమావేశం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎమ్మెల్యే సంజయ్ ఫిర్యాదు మేరకు కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సమావేశంలో గందరగోళం, పక్కదారి పట్టించారని ఆర్డీవో మహేశ్వర్ ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. తన పట్ల దురుసుగా ప్రవర్తించారని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లేశం ఇచ్చిన ఫిర్యాదుపై కౌశిక్‌రెడ్డిపై ఇంకో కేసున్న ÷ల్ చేశారు. ఈమేరకు వేర్వేరుగా మూడు కేసులను పోలీసులు నమోదు చేశారు.

## జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన మోదీ

- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల
- టన్నెల్ నిర్మాణం కోసం రూ.2,500 కోట్లు ఖర్చు



**న్యూఢిల్లీ, జనవరి 13 :** ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

## తెలుగు ప్రజలకు సీఎంల శుభాకాంక్షలు

### సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి, బాబు

హైదరాబాద్, జనవరి 13 : కొత్త ఏడాదిలో వచ్చే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరిగే ఈ పండుగ తొలిరోజు భోగి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భోగిమంటలతో సమస్యలు తీరిపోయి ప్రతి ఇంటా భోగ భాగ్యాలు కలగాలని ఇద్దరు సీఎంలు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి సీఎం చంద్రబాబు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికి మరొక్క మారు భోగి పండుగ శుభాకాంక్షలు.' అని ట్వీట్ చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుగు ప్రజలకు భోగి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు చెప్తూ ఇలా ట్వీట్ చేశారు. 'పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపుతూ, కొత్త కాంతులు పంచే భోగి మంటలు... ప్రజా పాలన తెచ్చిన మంచి మార్పులతో ప్రతి ఇంటా భోగభాగ్యాలు వెల్లివిరియాలని' ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తూ అధికారిక ఖాతాలో ట్వీట్ చేశారు.

## పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

- పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది
- మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి



**ఖమ్మం,జనవరి13 :** తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోందని రాష్ట గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. . తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోందని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం కుసుమంచిలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ప్రారంభించారు. రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటిని మంత్రి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్ని కుట్రలు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పేదల కల నెరవేర్చుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఒక్క రూపాయి ఎవరికీ ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేశారు. కేవలం పేదవారయితే చాలు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర పక్రియ అని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో పేదవాడికి తీయని కబురు చెబుతున్నామని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయబోతున్నామని అన్నారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగబోతోందన్నారు. రైతులకు రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు రూ. 12 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ భరోసా పథకం ద్వారా రూ.12 వేలు రెండు విడతలుగా ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## ట్రావెల్స్‌పై 300 కేసులు

**హైదరాబాద్, జనవరి 13 :** సంక్రాంతి నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్స్‌పై రవాణాశాఖ కొరడా ఝుళిపించింది. గత నాలుగు రోజులుగా రవాణాశాఖ తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, నిజామాబాద్, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాల్లో 12 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్ నగరంలోని ఎల్బీ నగర్, ఆరాంఘర్ వద్ద తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతోన్న ప్రైవేట్ ట్రావెల్స్‌పై 300లకు పైగా కేసులు నమోదు చేసినట్లు రవాణాశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు ఇష్టారాజ్యంగా ప్రయాణికుల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు వస్తున్నాయని..ఆ నేపథ్యంలో విస్తృత తనిఖీలు చేపట్టామన్నారు. వీటితో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

## నాలుగు పథకాలకు 45 కోట్లు

మొదటి పేజీ తరువాయి

భరోసాకు 2 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇక, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి స్కీంలో కన్ఫ్యూజన్ ఏం లేదు.. పథకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాం.. అలాగే, ఉపాధి హామీ పథకంలో సభ్యులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులు అని వెల్లడించారు. ఇందులో సెంట్ భూమి లేని వారికి వర్తిస్తుంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన స్పష్టత ప్రభుత్వం దగ్గర ఉంది. అధికారులు ఇందిరమ్మ కమిటీలు సమన్వయంతో పని చేయాలి అని సూచించారు. గ్రామాల్లో గ్రామసభ డయాస్ ఏర్పాటు చేసి చర్చించాలి.. గ్రామాల్లో ముడు చోట్ల ఫ్లెక్సీలని ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

## సందడిగా కైట్ ఫెస్టివల్

**హైదరాబాద్, జనవరి 13 :** సంక్రాంతి పండుగ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ముగ్గులు.. ఆ తరువాత పతంగులు. సంక్రాంతి సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా కైట్స్ ఎగురవేస్తుంటారు. మహిళలు ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులతో పండుగను జరుపుకోగా.. మగవారు పతంగులు ఎగురవేస్తూ ఆడి పాడి ఎంజాయ్ చేస్తుంటారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా పతంగులు ఎగురవేస్తుంటారు. అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పలు చోట్ల కైట్స్ ఫెస్టివల్స్‌ను నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడకు చేరుకుని పతంగులు ఎగురవేస్తారు. ఒకరితో ఒకరు పోటీ పడి మరీ గాలిపటాలను ఎగురవేస్తారు. బోయినపల్లిలో ఏర్పాటు చేసిన కైట్ ఫెస్టివల్‌లో చిన్నారులతో కలిసి మాజీ మంత్రి మల్లారెడ్డి పతంగులు ఎగిరవేశారు. మరోవైపు హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు 7వ అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ జరుగనుంది. అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను రాష్ట్ర పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. 19 దేశాల నుంచి 47 మంది ఇంటర్నేష నల్ ప్రొఫెషనల్ కైట్ ఫ్లైయర్స్ ఫెస్టివల్‌లో పాల్గొననున్నారు. అలాగే 14 రాష్ట్రాల నుంచి కైట్ ఫెస్టివల్‌లో 54 మంది నేషనల్ ప్రొఫెషనల్ కైట్ ఫ్లైయర్స్ పాల్గొంటారు. పతంగుల పండుగకు ఇండోనేషియా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, కెనడా, కంబోడియా, స్కాట్లాండ్, థాయిలాండ్, కొరియా, ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా, ఇటలీ, తైవాన్, సౌత్ ఆఫ్రికా, నెదర్లాండ్స్, తదితర దేశాలకు చెందిన 50 మంది కైట్ ఫ్లైయర్స్ హాజరుకానున్నారు. అలాగే గుజరాత్, పంజాబ్, తమిళనాడు, కేరళ, హరియాణా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన 60 మంది క్రీడాకారులు తరలిరాను న్నారు. ఈ మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కైట్ ఫెస్టివల్ జరుగనుంది.




## అనర్హులకు ఇళ్లు వస్తే కలెక్టర్లదే బాధ్యత

### మంత్రి కోమటిరెడ్డి సున్నితంగా హెచ్చరిక

**ఖమ్మం, జనవరి 13:** అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాల్సి ఉందని, భవనాలు ఉన్న వారికి ఇళ్లు ఇస్తే మొదటి బాధ్యులు కలెక్టర్ అవుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అర్హులైన వారికి ఇళ్లు రావాలన్నారు. అధికారులు, సిబ్బంది కీలక పాత్ర వహించాల్సి వుంటుంది.. అధికారులు, సిబ్బంది అలసత్వం ఉండొద్దు.. గ్రామాలు మీ ఇళ్లు అనుకుని పని చేయండి అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు. జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కొంచెం ఇంపా÷-టంగ÷ంట్ మీటింగ్ కారణంగా ఆలస్యంగా వచ్చానన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటనలు ఉంటాయని తెలిపారు. అక్రమాలు జరుగకుండా చూడాలన్నారు. అలాగే, ప్రజా పాలనలో ప్రజలు ఎంతో ఆశతో, నమ్మకంతో ఈ ప్రభుత్వాన్ని గెలిపించారు అని రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి తెలిపారు. వారి కోసం ఒక్కొక్కటిగా పని చేసి పెడుతున్నాం.. ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా లాంటి కార్యక్రమాలు జనవరి 26 నుంచి అమలు చేస్తామన్నారు. దీనికి గాను సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు.. దానికి మంత్రులు, అధికారులు అందరు హాజరయ్యారు.. ప్రతి అర్హుడైన పేదవాడికి న్యాయం జరిగేలా ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు. అర్హుడైన ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తాం.. రెవెన్యూ మంత్రి కూడ ఖమ్మం జిల్లాకు చెందిన వాడే ఆయన దగ్గర ఉండి మరి మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తారు.. 16 నుంచి 26 వరకు అధికారులు కష్టపడి, ప్రతి గ్రామానికి వెళ్ళి సర్వే చేయాలి.. పేదలకు ఇళ్లు అందేలా చూడాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

## భారత్‌లో పెరుగుతున్న హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు



**న్యూఢిల్లీ, జనవరి 13:** భారత్‌లో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా మరోచిన్నారి ఈ వైరస్ బారిన పడింది. పుదుచ్చేరికి చెందిన చిన్నారికి హెచ్‌ఎమ్‌పీవీ వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఆరోగ్య శాఖ అధికారి రవిచంద్రన్ వివరాల ప్రకారం.. సదరు చిన్నారి జ్వరం, దగ్గు, జలుబుతో ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం చిన్నారి వైద్య చికిత్సకు సహకరిస్తోందని చెప్పారు. కాగా, తాజా కేసుతో పుదుచ్చేరిలో హెచ్‌ఎమ్‌పీవీ కేసులు రెండుకు చేరాయి. గతవారం మూడేండ్ల చిన్నారి ఈ వైరస్ బారిన పడిన విషయం తెలిసిందే. చికిత్స తర్వాత పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యింది. తాజా కేసుతో కలిపి భారత్‌లో హెచ్‌ఎమ్‌పీవీ కేసులు 18కి చేరాయి.

## అధికార లాంఛనాలతో మంద జగన్నాథం అంత్యక్రియలు



ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతిచెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. మందా జగన్నాథం భౌతికకాయాన్ని నిమ్స్ నుంచి హైదరాబాద్‌లోని చంపాపేట్‌కు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సంతోష్‌నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం, ప్రస్తుత ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో పెద్దపుల్లయ్య- మంద సవారమ్మ దంపతులకు 1951 మే 22వ తేదీన మందా జగన్నాథం జన్మించారు. ఆయన తండ్రి నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా, తల్లి సవారమ్మ హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పని చేశారు. విద్యాభ్యాసం అనంతరం వైద్య వృత్తిలో కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నుంచి పోటీచేసి నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా కొనసాగారు. తర్వాత కొంతకాలానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1996, 1999, 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు. 2014 మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం
14 జనవరి
2025





# రోడ్డు భద్రత గురించి తెలుసుకోండి

**వాహనదారులకు మంత్రి సీతక్క హెచ్చరిక**



**ఆసిఫాబాద్, జనవరి 13 :** కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో స్త్రీ–శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాహనదారలు రోడ్డు భద్రత గురించి తెలుసుకోవాలి అన్నారు. బీర్లకు, బార్లలో ఖర్చు చేస్తున్నారు.. కానీ ప్రాణానికి రక్షణనిచ్చే హెల్మెట్ కోసం మాత్రం ఖర్చు చేయడం లేదని వాపోయారు. జిల్లాలో గత ఏడాదిలో 213 మంది చనిపోయారు.. మనతో పాటు మనల్ని నమ్ముకున్న వాళ్లు ఉంటారు.. అందుకే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు పాటించాలని మంత్రి సీతక్క తెలిపారు. ఇక, వాహనాలు ఎక్కి డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించరాదు.. సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేయరాదు అని సీతక్క సూచించారు. అలాగే, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని వెల్లడించింది. శిరస్త్రం లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, మితిమీరి వేగంతో వెళ్లరాదు అని పేర్కొన్నారు. దీంతో పాటు వాహనదారులు రోడ్డు మీదకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాలు తగ్గిపోతాయని మంత్రి సీతక్క చెప్పారు.

# పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగించాలి

■ **ప్రభుత్వానికి కేసీఆర్ సూచనలు** ■ **ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు**



**హైదరాబాద్, జనవరి 13:** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి రైతులు, వ్యవసాయానికి ప్రత్యేకమైన పండుగ అని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయానికి పండుగ శోభ సంతరించుకుందన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. 'పండిన పంటల రాశులతో ఇండ్లు కళకళలాడుతుంగా, రైతుల జీవితాల్లో సంక్రాంతి శోభ నిండుదనాన్ని సంతరించుకుంటుంది. నూతన తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండుగ కావాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు ప్రారంభించింది. రైతు సంక్షేమమే తొలి ప్రాధాన్యతాంశంగా నాడు అమలు చేసిన కార్యాచరణ పదేండ్ల అనతికాలంలోనే సత్ఫలితాలు ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా పథకాలు పటిష్ఠంగా అమలు చేశాం. తద్వారా సాధించిన వ్యవసాయ ప్రగతి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రశంసలు అందుకుంది. దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపామని తెలిపారు. కుల వృత్తులకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, ఆర్థిక సహకారం సబ్బండ కులాల జీవితాల్లో సంక్రాంతి శోభను నింపింది. పదేండ్ల బీఆర్ఎస్ సర్కార్ వ్యవసాయరంగ అభివృద్ధి కోసం దాదాపు నాలుగున్నర లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. రైతుల జీవితాల్లో వెలుగు నింపాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్లాం. ఉమ్మడి రాష్ట్రంలో దండగన్న తెలంగాణ వ్యవసాయం బీఆర్ఎస్ హయాంలో పండుగలా మారింది. రాజకీయాలకు అతీతంగా రైతన్న సంక్షేమమే ధ్యేయంగా పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని నేటి ప్రభుత్వం కొనసాగించాలి.' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు.



### ప్రజలందరికీ కవిత భోగీ శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భోగీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కేబీఆర్ పార్క్ వద్ద తెలంగాణ సంస్కృతి ఆధ్వర్యంలో వైభవంగా భోగి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా హాజరై భోగి మంటలను వెలిగించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు వచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హైదరాబాద్ నడిబొడ్డున పల్లె వాతావరణం సృష్టించి భోగి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భోగి అంటేనే ప్రతికూలతను వదిలిపెట్టి నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్లాలి. మన సంస్కృతిని ముందు తరాలకు అందించేందుకు పండుగలే వారధి అని కవిత పేర్కొన్నారు.

# వివాదరహితుడు, అతి సౌమ్యుడు మందా జగన్నాథం

**మంద జగన్నాథానికి నివాళులర్పించిన మాజీ మంత్రి కేటీఆర్**



**హైదరాబాద్, జనవరి 13:** వివాదరహితుడు, అతి సౌమ్యుడు మాజీ ఎంపీ, సీనియర్ రాజకీయ నాయకుడు మంద జగన్నాథం అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంద జగన్నాథ: పార్థివ దేహానికి కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మందా జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. జగన్నాథం మరణంతో తెలంగాణ ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయింది. ఆయన పాలమూరు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. నాలుగు సార్లు ఎంపీగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. వివాదరహితుడు, సౌమ్యుడైన మందా జగన్నాథం.. తెలంగాణ మేలు కోరుకున్న వ్యక్తి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి కాంక్షించిన వ్యక్తి జగన్నాథం అని కేటీఆర్ కొనియాడారు. గత కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో జగన్నాథం బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతి చెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు.

# హామీలు అమలు చేసే వరకు పోరాడుతాం

**మాజీ మంత్రి జోగురామన్న**

**ఆదిలాబాద్, జనవరి 13:** కేవలం అధికారంలోకి రావటానికే మాత్రమే హామీలు గుప్పించి ఇప్పుడు హామీలు అమలు చేయడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తూనే ఉంటామని తెలిపారు. సోమవారం రైతు భరోసా కింద రూ.15000 అందజేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ఆందోళన చేపట్టారు. మాజీ మంత్రి జోగురామన్న ఆధ్వర్యంలో అదిలాబాద్ బస్టాండ్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన మాట తప్పి మోసం చేసిందని జోగు రామన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు. కాగా, పోలీసులు శాంతియుతంగా నిరసన చేపడుతున్న జోగు రామన్న అడ్డుకున్నారు.




# కిషన్ రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ,స్పీకర్ ఓం బిర్లా**

**చిరంజీవి, పలువురు కేంద్రమంత్రులు, నేతల రాక**



**న్యూఢిల్లీ, జనవరి 13:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రంగురంగుల రంగవల్లులతో గ్రామాలు, పట్టణాలు ముస్తాబు కాగా.. కోడి పందేలు, ఎడ్ల పందేలతో పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు హోరెత్తిపోతున్నాయి. ఢిల్లీలోని ఆయన నివాసంలో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు కేంద్ర మంత్రులు, సినీ, ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానమంత్రి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసరాజు, సినీనటుడు చిరంజీవి, ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, పీవీ సింధు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మోదీ వీక్షించారు. గాయని సునీత పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను కిషన్‌రెడ్డి అందజేశారు. ఎంపీలు లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, లక్ష్మణ్, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి , డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బీజేపీ నేతలు సైతం వేడుకలో పాల్గొన్నారు. అలాగే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జ్యోతి రాధిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, సతీశ్ చంద్ర దూబే, శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. మరోవైపు పలువురు ఎంపీలు, పారిశ్రామికవేత్తలు, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. కేంద్ర మంత్రి నివాసానికి చేరుకున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్ రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు తెలుగు వంటలను సైతం రుచి చూపించేలా పలు వంటకాలను సిద్ధం చేశారు.

## భోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్




**హైదరాబాద్, జనవరి 13:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. మకర సంక్రాంతికి ముందు రోజు వచ్చే భోగి పండుగను తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. పిల్లలు, పెద్దలు ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేసి సందడి చేశారు. సామాన్య ప్రజలతోపాటు సినీ, రాజకీయ ప్రముఖులు సైతం భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇంట్లో భోగి సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు పాల్గొన్నారు. ఆయనతోపాటు ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, ముఠా గోపాల్, బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్, పట్లోల్ల కార్తిక్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# బంగ్లా సరిహద్దుల్లో కొనసాగుతున్న ఉద్రిక్తత

**భారత హైకమిషనర్‌తో బంగ్లావిదేశాంగ కార్యదర్శి భేటీ**

**న్యూఢిల్లీ, జనవరి 13:** సరిహద్దు ఉద్రిక్తతల మధ్య, బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిమ్ ఉద్దీన్ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను కలిశారు. ఈ సమయంలో సరిహద్దులో ఉద్రిక్తత గురించి ఇద్దరూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్య సమావేశం దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగింది. నిజానికి, షేక్ హసీనా ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ నుండి తొలగించిన తర్వాత, రెండు దేశాల మధ్య ఉద్రిక్తత కనిపించింది. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలు హింసకు గురవుతున్నారు. వారిని క్రూరంగా హింసిస్తున్నారు. భారతదేశం దాని గురించి కఠినంగా ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ సరిహద్దు నుండి కూడా చొరబాట్లు ప్రారంభమయ్యాయి. ఇటీవల బీఎస్ఎఫ్ చాలా మంది స్మగ్లర్లను పట్టుకుంది. సరిహద్దు వద్ద భద్రతా ఉల్లంఘనలను నివారించడానికి, బీఎస్ఎఫ్ సరిహద్దులో ముళ్ల తీగలను ఉపయోగిస్తోంది. బిఎస్ఎఫ్ చాలా కాలంగా ఈ పని చేస్తోంది. దీనిపై బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. భారతదేశం ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని మరియు భారతదేశం–బంగ్లాదేశ్ సరిహద్దులో ఐదు చోట్ల ముళ్ల తీగలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తోందని బంగ్లాదేశ్ తెలిపింది. సరిహద్దులో భారతదేశం కంచె వేయడం అనధికారికం. ఇలాంటి కార్యకలాపాలు ద్వైపాక్షిక సంబంధాలకు హాని కలిగిస్తాయని బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిం ఉద్దీన్ అన్నారు. ఈ సమావేశానికి ముందు బంగ్లాదేశ్ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను పిలిపించినట్లు వార్తలు వచ్చాయి. కానీ తరువాత సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తత గురించి చర్చించడానికి అతన్ని పిలిచారని వార్తలు వచ్చాయి. బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శిని కలిసిన తర్వాత, భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. నేను విదేశాంగ కార్యదర్శిని కలిశాను. సరిహద్దు నేరాలను రహితంగా చేయడం, నేరస్థుల కదలికలను ఆపడం, మానవ అక్రమ రవాణా సవాళ్లను ఎదుర్కోవడం వంటి అంశాలపై చర్చించాను.సరిహద్దులో ముళ్ల తీగల ఏర్పాటుకు సంబంధించి మా మధ్య పరస్పర ఒప్పందం ఉందని ఆయన అన్నారు. ఈ విషయంలో బీఎస్ఎఫ్, బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. పరస్పర ఒప్పందం అమలు అవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇంతలో బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిమ్ ఉద్దీన్ మాట్లాడుతూ.. భారత అధికారులు ఎటువంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. రెచ్చగొట్టే చర్యలకు దూరంగా ఉండండి. ఎందుకంటే ఇది ఉమ్మడి సరిహద్దు వెంబడి ఉద్రిక్తతలను పెంచుతుంది. సరిహద్దులో శాంతి, సామరస్యాన్ని కాపాడుకునే విధంగా సరిహద్దు సమస్యను పరిష్కరించాలి. అంతకుముందు, బంగ్లాదేశ్ హోం వ్యవహారాల సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) జహంగీర్ ఆలం చౌదరి మాట్లాడుతూ.. సరిహద్దు గార్డు బంగ్లాదేశ్, స్థానిక ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత కారణంగా భారతదేశం సరిహద్దులో ముళ్ల తీగలను ఏర్పాటు చేసే పనిని నిలిపివేసిందని అన్నారు. బంగ్లాదేశ్‌తో ఉన్న 4156 కిలోమీటర్ల సరిహద్దులో భారతదేశం ఇప్పటికే 3271 కిలోమీటర్ల మేర కంచె వేసిందని, దాదాపు 885 కిలోమీటర్ల సరిహద్దుకు కంచె వేయలేదని ఆయన అన్నారు. ఇటీవల ఐదు రంగాలలో వివాదాలు తలెత్తాయి.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
14 జనవరి
2025






# కమనీయం... గోదా కళ్యాణం!!



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో సోమవారం గోదా... రంగనాథుల కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నారసింహుడిని పాండురంగనాథుడిగా, ఆండాల్ అమ్మవారిని గోదాదేవిగా రకరకాల పూలు, వజ్ర వైఢూర్యాలు, బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్టింపజేసి కల్యాణ తంతును ఆరంభించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, పారాయణీకుల వేదపారాయణాల నడుమ.. మేళతాళాలు, సన్నాయి వాయిద్యాల హోరులో గోదా రంగనాథుల కల్యాణాన్ని నయనానందకరంగా నిర్వహించారు. గోదా కల్యాణాన్ని వీక్షించిన భక్తులకు.. అవివాహితులకు కల్యాణప్రాప్తి కలుగుతుందని, భార్యాభర్తల మధ్య అపార్థాలు ఉంటే తొలగిపోయి అన్యోన్య దాంపత్యం సిద్ధిస్తుందని అర్చకులు ప్రవచించారు. డిసెంబర్ 16న మొదలైన ధనుర్మాస ఉత్సవాలు.. మంగళవారం(జనవరి 14) నిర్వహించే 'ఓడిబియ్యం' కార్యక్రమంతో ముగియనున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరసింహమూర్తి, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.







## వెన్నకృష్ణుడుగా...కాళీయ మార్ధనునిగా నారసింహుడు

**యాదగిరి కొండపై శోభాయమానంగా అలంకారాలు.. నాలుగో రోజు గుట్ట నరసింహుని దర్శించుకున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్**





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అధ్యయనోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం నాలుగో రోజు ఉదయం వెన్నకృష్ణునిగా, సాయంత్రం కాళీయమర్దనుడిగా నారసింహుడు భక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం ఆలయంలో స్వామివారికి నిత్య ఆరాధనలు ముగిసిన అనంతరం.. అర్చకులు నరసింహుడిని వెన్నకృష్ణుడి అలంకారంలో అందంగా ముస్తాబు చేశారు. అనంతరం ఆలయ తిరివీధుల్లో విహరింపజేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఇక సాయంత్రం ప్రధానాలయంలో మూలవరులకు నిత్య పూజల అనంతరం.. యాదగిరీశుడిని కాళీయమర్ధనుడి అలంకారంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. బంగారు ఆభరణాలు, వజ్ర వైఢూర్యాలు ధరించిన నరసింహుడు.. కాళీయమర్ధనుడి అలంకారంలో ఆలయ మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నేడు వటపత్రశాయి, వైకుంఠనాథుడిగా అలంకార సేవలు**

అధ్యయనోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన మంగళవారం స్వామివారికి వటపత్రశాయి, వైకుంఠనాథుడి అలంకార సేవలు చేపట్టనున్నారు. ఉదయం వటపత్రశాయి అలంకారంలో, సాయంత్రం వైకుంఠనాథుడి అలంకారంలో ముస్తాబు చేసి ఆలయ మాడవీధుల్లో ఊరేగించి భక్తులకు దర్శనం కల్పించనున్నారు.





## శ్రీలక్ష్మీనరసింహా...హామీలు అమలు చేసేలా సీఎం రేవంత్‌కు శక్తిని ప్రసాదించు

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు, హామీలను అమలు చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి మరింత శక్తిని ప్రసాదించాలని లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థించినట్లు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని సోమవారం ఆయన దర్శించుకున్నారు. గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలన్నదే సీఎం రేవంత్ సంకల్పమని, ఇందుకోసం సీఎం 24 గంటలు కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే ధృడసంకల్పంతో ముందుకు సాగుతున్న సీఎం రేవంత్‌కు మనోధైర్యం, మంచి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ స్వామివారు మరింత శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు. స్పీకర్ హోదాలో స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పాడిపంటలతో, సుఖశాంతులతో ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నామని తెలిపారు. అంతకుముందు ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ప్రధానాలయ ముఖ మండపంలో అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా.. ఆలయ ఈవో భాస్కర్ రావు లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి నారసింహుడి ఫోటోను బహుకరించారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
14 జనవరి
2025





# షాపుల కోసం ఎమ్మెల్యేకు డబ్బులిచ్చామనే ఆరోపణలు అవాస్తవం

## యాదగిరిగుట్ట వర్తక వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు గడ్డమీది మాధవులు గౌడ్



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్టపైన దుకాణాల ఏర్పాటు కోసం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు డబ్బులు ఇచ్చామని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని యాదగిరిగుట్ట వర్తక వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు గడ్డమీది మాధవులు గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం యాదగిరిగుట్టలో వర్తక వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండపైన 15 షాపుల కోసం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు డబ్బులు ఇచ్చామని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆరోపించడం సరైంది కాదన్నారు. ప్రస్తుతం ఆరోపణలు చేస్తున్న గొంగిడి సునీతను గతంలో ఆమె ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేకసార్లు కలిసిన విషయాన్ని గుర్తుచేశారు. అధికారంలో ఉన్న ఎమ్మెల్యేను కలిసినంత మాత్రానా ఏదో జరిగిందని అనుమానించడం సరికాదన్నారు. రాజకీయ పార్టీల రాజకీయ ప్రయోజనాల కోసం వర్తక సంఘాన్ని వాడుకోవద్దన్న ఆయన.. దయచేసి వర్తక సంఘాన్ని రాజకీయాల్లోకి లాగొద్దని నాయకులకు విజ్ఞప్తి చేశారు. 1989లో వర్తక సంఘం ఏర్పడిన నాటి నుండి అధికారంలో ఏ పార్టీ ఉన్నా, ఎమ్మెల్యేగా ఎవరున్నా సహకారం కోసం కలుస్తామని, ఆమాత్రనా ఏదో ఆపాదించడం కరెక్ట్ కాదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో వర్తక సంఘం ఆధ్వర్యంలో గొంగిడి సునీతను లెక్కలేనన్నిసార్లు కలిశామని, ఆమాత్రానా ఏదో జరిగిందని భావించొచ్చా అని ప్రశ్నించారు. వర్తక సంఘం ప్రయోజనాల కోసం స్థానిక ఎమ్మెల్యేను కలవడం సర్వసాధారణమని, అందులో భాగంగానే ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను కలిశామన్నారు. అంతేతప్ప అదనంగా మరో 15 షాపుల కోసం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు ఎలాంటి డబ్బులు ముట్టజెప్పలేదని క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్ చేస్తున్న డిమాండ్ మేరకు.. వర్తక సంఘం, ఎమ్మెల్యే మధ్య ఎలాంటి లావాదేవీలు జరగలేదని వీరభద్రస్వామి దేవాలయంలో ప్రమాణం చేయడానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. దయచేసి మీ రాజకీయ ప్రయోజనాల కోసం వర్తక సంఘానికి రాజకీయ రంగు పులుమొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట వర్తక వెల్ఫేర్ సంఘం గౌరవాధ్యక్షుడు కొన్నె రమేష్, ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, ఉపాధ్యక్షులు గుజ్జ శ్రీనివాస్, వెంకటేష్, కీసరి బాలరాజు, కోశాధికారి గుండ్లపల్లి నరసింహ తదితరులు ఉన్నారు.

# మాసాయిపేట ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా బైండ్ల కిషన్





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట మండలం మాసాయి పేట గ్రామ కమిటీ ఎన్నిక సమావేశం సోమవారం నిర్వహించారు. లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహా ప్రదర్శనను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించి తీరుతాం ఎన్ని అడ్డంకులు వచ్చిన వెను తిరిగేది లేదని గుట్ట మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీనారాయణ చెప్పారు. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఒగ్గు కిషన్ బైండ్ల యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామం ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి యం యస్ పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ చివరి దశకు చేరుకున్నదని అన్నారు. మాదిగ మరియు 57 ఉప కులాలకు ఫలాలు అందే సమయంలో కొంతమంది మాల అనువాదులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారనీ... వాళ్ళు ఎన్ని కుట్రలు చేసినా వర్గీకరణ జరగక మానదు అని అన్నారు....ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహా ప్రదర్శనను విజయవంతం చేయుటకు అందరూ శ్రమించి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.. అనంతరం గ్రామ కమిటీనీ ఎన్నిక చేశారు. ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి బొల్లారం నాగరాజు మాదిగ బర్ల శివ మాదిగ, అధికార ప్రతినిధిగా సుంచు భాస్కర్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా సుంచు సిద్దు, ఉపాధ్యక్షుడిగా చల్లూరి నాగరాజు, ఉపాధ్యక్షుడిగా గ్యార మహేష్, కార్యదర్శిగా సుంచు భాస్కర్, సహాయ కార్యదర్శిగా సుంచు రఘు, కమిటీ సభ్యులు సుంచు పెద్దబాబు, బాకి నవీన్, సుంచు అరుణ్ సంకటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జాడ్యాలను వదులుకోవాలి

## సంక్రాంతి ఉత్తేజానికి ప్రతీక

శ్రీశైలం,జనవరి 13 : పల్లె, పట్నం తేడా లేకుండా ప్రజలందరూ మూడు రోజుల పాటు ఉత్సాహంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి. ప్రతి లోగిలి ఇప్పటికే రంగుల క్రాంతిని సంతరించుకోగా.. భోగి పండుగతో అసలు పర్వదినం ప్రారంభం కానుంది. సూర్యుడు దక్షిణాయంలో ఉండే చివరి రోజుగా భోగిని చెప్పుకొంటారు. ఈ ఏడాది భోగికి మరో విశిష్టత సైతం ఉంది. సోమవారం, పుష్య మాసం, పౌర్ణమి, ఆరుద్ర నక్షత్రం కలిసి రావడంతో ఈ రోజుని శివ ముక్కోటిగా పండితులు చెప్పుకొంటున్నారు. 110 ఏళ్లకోసారి ఈ అద్భుత కలయిక వస్తుందంటున్నారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన ఈ భోగి నాడు ఆవు పేడతో చేసిన పిడకలు, నెయ్యితో పాటు ఇంట్లోని పాత కలప వస్తువులతో వేసే భోగి మంటల్లో మనలోని దుర్గుణాలు సైతం వేసి ఈ సంక్రాంతి నుంచి మనలో ప్రగతి క్రాంతి వెల్లివిరియాలని కోరుకుందాం. ప్రస్తుతం యువతను పెడదోవ పట్టిస్తున్న జాఢ్యాల్లో మద్యం, ధూమపానం, మత్తు పదార్థాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఈ ఏడాది భోగి మంటల్లో మనలోని చెడు వ్యసనాలన్నీ వేసి దహనం చేయాలి. గత ఏడాది ఉమ్మడి జిల్లాలో అక్రమ మద్యం, గంజాయి పట్టుకున్న ఘటనలు సుమారు 500 పైగా చోటు చేసుకున్నాయి. జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం ఏ విధంగా ఉందో తెలుసుకునేందుకు ఈ గణాంకాలే నిదర్శనం. ఇటువంటి వాటిని ఈ ఏడాది నుంచే దూరం చేసుకుందాం. ప్రస్తుతం సమాజంలో ప్రజలను పట్టి పీడిస్తున్న మరో జాఢ్యం సెల్‌ఫోన్. ప్రజలందరూ రోజులో ఎక్కువ సమయం దీనికే అతుక్కుపోతున్నారు. గడుపుతూ..కుటుంబం, పిల్లలు, భవిష్యత్తును దూరం చేసుకుంటున్నారు. దీన్ని వినియోగించే సమయాన్ని చాలా వరకు తగ్గించాల్సిన అవసరం ఉంది. ఇకపోతే పర్యావరణానికి హాని తలపెడుతున్నప్లాస్టిక్ భూతం వేగంగా విస్తరిస్తుంది. ఇలా నిత్యం టన్ను పైగా ప్లాస్టిక్ వ్యర్థాలు పోగవుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు మన వంతు కర్తవ్యాన్ని నిర్వహిద్దాం. మరో వైపు అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, రహదారుల విస్తరణ పేరుతో నరికేస్తున్న చెట్ల స్థానంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు ఈ సంక్రాంతి నుంచే శ్రీకారం చుడదాం.

ఉమ్మడి జిల్లాలో సుమారు 50శాతం మంది కాలు కదపకుండా బద్ధకానికి బద్దులైపోయారు. దీంతో అనేక మంది రక్తపోటు, మధుమేహం, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రజలు తమ బద్ధకాన్ని విడిచిపెట్టి.. నిత్యం ఉదయాన్నే నడక, వ్యాయామం చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు జీవితాన్ని ఉత్సాహంగా గడపాలని ఆశిద్దాం.

# అనుమతులతో లెక్కలేదు



## బరులు ఏర్పాటు యధాతథం

## గుట్టుచప్పుడు కాకుండా

## కోడిపందాలకు రెడీ

భీమవరం,జనవరి13 : సంక్రాంతి కోడి పందాలకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా భారీగా బరులు రెడీ అయ్యాయి. పందాల నిర్వాహకులు అనుమతుల కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులు నేరుగా పందాల నిర్వాహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా వందకుపైగా కీలక బరులు ప్రారంభించడానికి సర్వం సిద్ధమైంది. అయితే ఇప్పటికే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కోడిపందాల బరులు ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చినప్పటికీ అవి ఈ పండుగ సీజన్‌లో ఖచ్చితంగా అమలయ్యే అవకాశాలు లేనట్టు తెలుస్తుంది. పోలీసు యంత్రాంగం కూడా చేతులెత్తేయడంతో పబ్లిక్‌గా బరులు ప్రధాన రహదారుల చెంతనే ఏర్పాటవుతున్నాయి. వీటిని ప్రారంభించేందుకు ప్రజాప్రతినిధులు సైతం ముందుకు వస్తుండడంతో అధికారులు చేతులెత్తేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సంక్రాంతి పర్వదినాల ముసుగులో జూద క్రీడల నిర్వహణకు జోరుగా సన్నాహాలు జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జోరుగా కోడిపందేలు, జూదాలు నిర్వహించేందుకు పందెం రాయుళ్లు అందుకనుగుణంగా సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాలవ్యాప్తంగా కోడిపందాల నిర్వాహణకు బరులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొబ్బరితోటలు, ఖాళీ ప్రదేశాలను ఎంపిక చేసుకుని అక్కడ ట్రాక్టర్లుతో చదును పనులు చేయిస్తున్నారు. మరోపక్క కోడిపందాలతో పాటు వాటి చెంతనే గుండాటలు ఆడుకునేందుకు రూ. లక్షల్లో అంతర్గత ఒప్పందాలు జరిగిపోతున్నాయని చెబుతున్నారు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే కోడి పందాలు నిర్వహిస్తున్నప్పటికీ పోలీసు, రెవెన్యూ యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తోంది. గతం కంటే భిన్నంగా జిల్లా వ్యాప్తంగా భారీగా పందెం బరుల ఏర్పాటుకు కూటమి నేతలతో పాటు వైసీపీ నేతలు కూడా ఎవరికి తగిన తీరిలో వారు బరుల ఏర్పాటులో రంగంలోకి దిగారు. జిల్లా వ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో బరులు నిర్వహిస్తున్నారు. ఐ.పోలవరం మండలం మురమళ్ల, కాట్రేనికోన మండలం చెయ్యేరు, ముమ్మిడివరం మండలం కొత్తలంకలతో పాటు ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం, అమలాపురం మండలంలోని అనేక ప్రాంతాలతో పాటు రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట, రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల పరిధిలో భారీగా పందెం బరులు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. 216 జాతీయ రహదారిని ఆనుకుని బరులు ఏర్పాటవుతున్నాయి. మరోవైపు సంక్రాంతి సంబరాల పేరిట సెట్టింగులు వేసి ఆ ముసుగులోనే గుండాట, పేకాట, కోడి పందాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడక్కడా తమ ఉనికిని చాటుకునేందుకు ఫ్లెక్సీలు పెట్టి ఫొటోలు తీయడం 'షరా మామూళ్ల'గానే మారింది. మరికొన్ని చోట్ల పోలీసు బందోబస్తు నడుమ బరులను ట్రాక్టర్లతో దున్నేస్తున్నట్టు చేస్తున్నప్పటికీ అవి మొక్కుబడిగానే జరుగుతున్నాయి. బరి ఒకచోట ఉంటే మరోచోట ట్రాక్టర్‌తో దున్నే పనులు చేయడం కనిపిస్తోంది. ఈ సారి మురమళ్లలో భారీ ఏర్పాట్ల నడుమ కోడిపందాలు నిర్వహించడానికి వీఐపీ బరిని సిద్ధం చేస్తున్నారు. కోడిపందాల బరుల వద్ద కొన్నిచోట్ల ఇప్పటికే బెల్టుషాపులు పబ్లిక్‌గా వెలిశాయి. నిబంధనకు విరుద్ధంగా బహిరంగ లిక్కర్ విక్రయాలు పందెం బరుల వద్ద చేయడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పోలీసు యంత్రాంగం కనుసన్నల్లోనే బరులు ఏర్పాటయ్యే విధంగా కూటమి నాయకులు, పోలీసులతో మంతనాలు జరుపుతున్నారు. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులకు ఇష్టం లేకుండా బరులు వేస్తుంటే వాటిని పోలీసులు అడ్డుకునే విధంగా వ్యూహాలు రూపొందించారు.

# భగవంతుడికి కృతజ్ఞతగా ఉండాలి

**తిరుమల,జనవరి13 :** సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన రోజే సంక్రాంతి. దేవుడికి ఎన్నో సార్లు మొక్కాం కానీ మా మొర ఆలకించడం లేదని అంటుంటారు కొందరు. భక్తితో మొక్కకేస్పొయినా, వాళ్లను మాత్రం లక్షణంగా చూస్తున్నాడని ఆరోపిస్తుంటారు ఇంకొందరు. రోజు గుడికి వెళ్లే వాళ్లు, ఇంట్లో పూజలు చేసి. భగవంతుడిని కొలిచే వాళ్లను పట్టించుకోవడం లేదని వాపోతుంటారు మరి కొందరు. ఆ దేవుడికి మా మీద ఇంకా యకలగలేదని మరికొందరు బాధపడుతూ ఉంటారు. నిజానికి పూజలు, వ్రతాలు, ప్రార్థన... దేవుడి మీద, సమ్మకంతో చేసేవి. మరి భగవంతుడు కరుణించాలంటే... మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. కృతజ్ఞతతో మెలగాలి. దేవుడికి పూజలు చేసేటప్పుడు కోర్కెలు తీర్చమని అడిగేటప్పుడు మనసులో ఎలాంటి దురుద్దేశ్యం ఉండకూడదు. అలాగే అవి ఇతరులకు కీడు చేసేవి కాకూడదు. సుఖాలు, సంతోషాలు కావాలని దేవుడిని అడగడం కంటే నీతి నిజాయితీతో ప్రవర్తిస్తామని.. దేపుడికి మాట ఇవ్వడం ముఖ్యం. భక్తులు దేవుడిపట్ల కృతజ్ఞతతో వ్యవహరిస్తారు. అందుకోసమే పూజలు ప్రార్థరలు, వ్రతాలు చేస్తారు. అలా కాకుండా ఐశ్వర్యం, ఉద్యోగం, పదవి లాంటివి ఇవ్వాలని అడగకూడదు. తెలివి తేటలు, ప్రతిభతో మనిషి

వాటిని సాధించుకోవాలి. 'దేవుడా నీవే నాకు దిక్కు, నేనేం చేయను, నీవే నాకు అన్ని చేసిపెట్టాలని మొక్కుకుంటే ఫలితం ఉండదని పురాణాలే చెప్తున్నాయి. ప్రతి ఒక్కరూ తప్పక ప్రయత్నం చేయాలని సూచించాయి. గుడికి వెళ్లినప్పుడు దేవుడిని పూజిస్తూ, లోపలున్న చెడు స్వభావాన్ని తొలగించుకోవాలని పురాణాలు చెప్తున్నాయి. దేవుడు గుడి మాత్రమే కాదు ప్రకృతిలోని ప్రతి ఒక్కటి పూజనీయమే. సాటి మనుష్యులు, చెట్లు, పుట్టలు, ఆకులు,నదులు.. అన్నీ.అందుకే. నదులు, చెట్లను పూజించే సంప్రదాయం వచ్చింది. అంటే మనిషి జీవించడానికి యోగపడే ప్రతిదానికీ కృతజ్ఞత తెలపాలి. పూజించడం. ప్రార్థన చేయడం కూడా అలాంటివే.

# భర్తను చంపిన ఇద్దరు భార్యలు

సూర్యాపేట, జనవరి 13 : భర్తను ఇద్దరు భార్యలు కలిసి ఘోరంగా హత్య చేసిన సంఘటన చివ్వెంల మండలం గుర్రంతండాలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుర్రంతండాకు చెందిన ఓ వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. ఇక భర్తపై కక్ష పెంచుకున్న భార్యలు.. అతన్ని అంతమొందించాలని నిర్ణయించుకున్నారు. దీంతో గుట్టుచప్పుడు కాకుండా ఆదివారం అర్ధారత్రి రోకలి బండతో కొట్టిచంపారు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులను అప్రమత్తం చేశారు. పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. భర్తను చంపిన ఇద్దరు భార్యలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
14 జనవరి
2025





# ప్రకృతితో కలసి నడవడమే సంక్రాంతి పరమార్థం!

మన వేదాలు, ఉపనిషత్తులు సృష్టిలోని ప్రతి దానిలోనూ భగవంతుడిని చూడాలని చెప్పాయి. ప్రతి ఒక్కరూ తనలాగే చూడగలిగితే జీవితం సంతోషంగా సాగిపోతుంది. ప్రకృతి పట్ల కృతజ్ఞతతో ఉండటం అంటే ప్రకృతిని నాశనం చేయకుండా ఉండడమే. ప్రకృతితో కలిసి బతకడమే. అలా జీవించగలిగినప్పుడే ఎలాంటి విపత్తులు రావు. సంక్రాంతి కూడా ప్రకృతికి కృతజ్ఞత చెప్తూ జరుపుకునే పండుగే. సంక్రమణంలో భాగంగా పుష్య మాసంలో సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ పర్వకాలమే సంక్రాంతి. ఇది మూడు రోజుల పర్వం. పంట చేతికి అందటం వల్ల రైతులు ఆనందోత్సాహాలతో గడిపే సమయం ఇది. తమకు పాడిపంటలనిచ్చిన పండుగగా రైతులు సంక్రాంతిని కృతజ్ఞతా పూర్వకంగా జరుపుకొంటారు. పంటను చేతికిచ్చిన భగవంతుడికి, పొలాల్ని దున్నే ఎద్దులకు ఈ పండుగ ద్వారా ధన్యవాదాలు తెలుపుతారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వాల్లోని అంతరార్థం ఇదే. ఈ పండుగ నాటికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంటికి చేరుతుంది. అందుకే సంతోషంతో ఈ పండుగ చేసుకుంటారు. తమకు వ్యవసాయంలో సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజిస్తారు. విత్తనం వేసింది మొదలు పంట నూర్పుళ్ళ వరకు సహాయం చేసినందుకు కూలీలకు పండిన ధాన్యంలో కొంత ఇస్తారు. అలాగే గంగిరెద్దుల హరిదాసులు, జంగాలు అందరూ ఈ పండగ రోజుల్లో కనిపిస్తారు. ప్రజలు సంతోషంగా వాళ్లకు దానధర్మాలు చేస్తారు. అందరూ కలిసి జీవించే సమైక్య జీవనానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మకర సంక్రాంతి సూర్యుణ్ని ఉద్దేశించి చేసే మహా పర్వదినం. సూర్యుడు మానవ ప్రపంచానికి నేత్రం వంటివాడు. అతను లేకుంటే ప్రపంచానికి వెలుగు ఉండదు. సూర్యుడే మానవాళికి ఆరోగ్య ప్రదాత. సూర్యకాంతి వల్లే ప్రకృతి వికసిస్తుంది. సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది. మేఘాలు ఏర్పడతాయి. వర్షాలు కురుస్తాయి. పంటలు పండుతాయి. చెట్లు పెరుగుతాయి. మానవుల జఠరాగ్ని ఆరిపోకుండా ఉంటుంది. శరీర అవయవాలన్నీ చక్కగా పనిచేస్తాయి. ఈ విధంగా మకర సంక్రాంతి ఆరోగ్య కారకమైన పండుగగా కూడా విరాజిల్లుతున్నది. శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు



వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరుస్తుంది. సంక్రాంతి అంటే 'చేరుట' అని అర్థం కూడా ఉంది. సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబురాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజని అర్థం. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే సమయం కావటంతో రైతులు ఎంతో ఆనందంగా ఉంటారు. ఈ రోజు సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి, ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటల్లో పనికిరాని దుస్తులు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించుకుంటారు. భోగి పండుగ రోజు ఉదయం పిల్లలకు స్నానాలు చేయించి కొత్తదుస్తులు వేసి వారిని తూర్పు వైపునకు కూర్చోబెట్టి రేగుపళ్లు, చిల్లర నాణేలను కలిపి వారి తలపై పోస్తారు. తర్వాత పిల్లలకు హారతి ఇస్తారు. ఇలా చేయడం ద్వారా వారిపై పడిన దిష్టి తొలగిపోతుందని భావిస్తారు. అంతేకాకుండా పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది. బాహ్య నేత్రాలకు కనిపించని బ్రహ్మరంధ్రం తలపై భాగంలో ఉంటుంది. భోగిపళ్లను తలపై పోయడం ద్వారా అవి బ్రహ్మ రంధ్రాన్ని ప్రేరేపిస్తాయి. తద్వారా పిల్లల బుద్ధి వికసిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. మకర సంక్రాంతి విశేష పర్వదినం. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ఈ పుణ్యదినాన సూర్యునికి అర్ఘ్యాలు ఇవ్వడం, పూజలు చేయడం, దాన ధర్మాలు చేయడం పరిపాటి. కాల గమనం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తున్నందున శరీరానికి సమతౌల్యం అవసరం. ఇందుకోసం నువ్వులు కలిపిన చక్కెరను తినడం, బెల్లంతో కలగలిపి చేసిన నువ్వుల లడ్డూలను తినడం కనబడుతుంది. పండుగ రోజున నెయ్యిని, కంబళ్లనూ, బెల్లాన్నీ, దానం ఇవ్వడం, ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేయడం సంప్రదాయంగా వస్తున్నది. సూర్యుడి రథాన్ని ముగ్గుగా వేసి, దానిపై పేడతో చేసిన గొబ్బెమ్మలను, నువ్వులు, బియ్యం, చెరుకుగడలను ఉంచడం ప్రతి ఇంటి వాకిటా కనబడుతుంది. శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరుస్తుంది. ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయి. బొమ్మల పండుగ, ముగ్గుల పండుగ, పంటల పండుగ, పశువుల పండుగ, పెద్దల పండుగ, పెద్ద పండుగ? ఇలా సంక్రాంతికి ఎన్నో పేర్లు. వీటన్నిటికన్నా సంక్రాంతి అనగానే మనకు గుర్తుకు వచ్చేవి ప్రతి ఇంటి ముంగిటా మెరిసిపోయే ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసుల భజనలు, గంగిరెద్దుల ఆటలు, భోగిమంటలు, అరిసెలు, బొమ్మల కొలువు వంటివి ఆనందాన్ని ఇస్తాయి. సంక్రాంతి పుష్యమాసంలో వస్తుంది. వరుస ప్రకారం పుష్యమాసం సంవత్సరంలో పదో మాసం. ఈ నెలలో పూసగుచ్చడానికి కూడా పొద్దు ఉండదని నానుడి. చల్లచల్లని గాలులు మేనును స్పృశించడం, మంచుజల్లులు పుడమిని ముద్దాడటం. ఇవన్నీ పుష్య సోయగాలే. పుష్య అంటే పోషణ శక్తి కలదని అర్థం. పుష్య పూర్ణిమ నాటి రాత్రి సిద్ధాంతులు దూదిని మంచులో ముంచి ఆ మర్నాడు దాన్ని పిండి ఆ ప్రక్రియలో వచ్చిన నీటి చినుకుల్ని బట్టి వర్ష నిర్ణయం చేసేవారని చెబుతారు. ఎన్ని చుక్కలు జారిపడితే అన్ని కుంచాల వాన కురుస్తుందని అంచనా వేసేవారు. ప్రాచీన కాలంలో ప్రకృతి పరిశీలన ద్వారా మనిషి సాధించిన వైజ్ఞానిక ప్రగతికి ఇది ప్రతీకగా కనిపిస్తుంది. అలాగే దేవుడికి కృతజ్ఞతతో పూజలు చేస్తారు. కళ్లాపి చల్లడం. ముగ్గులు వేయడం. గొబ్బిళ్ళు పెట్టడం, పతంగులు ఎగరవేయడం. భోగిమంటలు వేయడం ద్వారా ఈ పండగ రోజుల్లో ప్రకృతిని అరాధిస్తారు. అందుకే ప్రజలు ఒకరితో మరొకరు కృతజ్ఞతతో మెలగాలని వాటి చెప్పే పండుగ పరమార్థం.

# నదీస్నానం ఎంతో మంచిది

## సంక్రాంతికి సూర్య నమస్కారం తప్పనిసరి



విజయవాడ, జనవరి 13 : సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పుడు మకర సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. ఈ రోజున గంగాతోపాటు ఇతర పవిత్ర నదులలో స్నానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. కానీ అలా కుదరని పక్షంలో ఇంట్లోనే స్నానం చేసే నీటిలో గంగాజలం కలుపుకుని స్నానం చేయాలి ఇలా చేయడం వల్ల గంగాస్నానం చేసినంత ఫలితం ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం మకర సంక్రాంతి రోజున స్నానం చేయడం, దానం చేయడం వల్ల వారి సంపదకు హాని ఉండదు. ఇది కాకుండా మకర సంక్రాంతి రోజున ఉడకబెట్టిన పప్పు, బియ్యం దానం చేస్తారు. అంతేకాకుండా నువ్వులు, చిర్వా, ఉన్ని బట్టలు, దుప్పట్లు మొదలైన వాటిని దానం చేయడం కూడా మంచిది. వైదిక క్యాలెండర్ ప్రకారం మాఘ మాసంలోని రోజున ఆత్మకు కారకుడైన సూర్యభగవానుడు ధనుస్సు రాశి నుంచి బయటకు వెళ్లి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. అందుకే జనవరి 14, 2025న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. ఈ రోజున ఉదయం 09.03 గంటల నుంచి సాయంత్రం 05.46 గంటల వరకు శుభముహూర్తం. ఈ కాలంలో స్నానం, ధ్యానం, పూజలు, జపం, తపస్సు, దాన ధర్మాలు చేయవచ్చు. అదే సమయంలో మహా పుణ్యకాలం ఉదయం 09.03 నుంచి 10.48 వరకు ఉంటుంది. ఈ కాలంలో పూజలు, దానం చేయడం వల్ల సూర్యభగవానుడి విశేష ఆశీస్సులు లభిస్తాయి. జ్యోతిష్యుల అభిప్రాయం ప్రకారం జనవరి 14న సూర్యభగవానుడు ధనుస్సు రాశిని వదిలి ఉదయం మకరరాశిలోకి ప్రవేశిస్తాడని తెలిపారు. సంక్రాంతి సూర్యభగవానుడి రాశి మారిన తేదీన జరుపుకుంటారు. అందుకే జనవరి 14న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. మకర సంక్రాంతి రోజున సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలి. ఈ సమయంలో సూర్య భగవానుడికి నమస్కరిస్తూ రోజును ప్రారంభించండి. మీ ఇంటిని శుభ్రం చేసుకోవాలి. అరోజువారీ పనులు పూర్తి చేసిన తర్వాత, సౌకర్యవంతంగా ఉంటే గంగా లేదా పవిత్ర నదిలో స్నానం చేయండి. సౌకర్యం లేకుంటే గంగాజలం ఉన్న నీటితో స్నానం చేయండి. పసుపు రంగు దుస్తులు ధరించండి. ఆ తరువాత సూర్య భగవానుడికి నీటిని సమర్పించి, నువ్వులను తీసుకుని ప్రవహించే నీటి ప్రవాహంలో తేలే విధంగా వేయండి. సరైన ఆచారాలతో సూర్య భగవానుడిని పూజించండి. పూజ సమయంలో సూర్య చాలీసా పఠించండి. చివరగా హారతి చేయడం ద్వారా పూజను ముగించండి. పూజ తర్వాత అన్నదానం చేయండి. మకర సంక్రాంతి రోజున పూర్వీకులకు నైవేద్యాలు, పిండదానం కూడా చేస్తారు. సంక్రాంతి మరుసటి రోజు కనుము. ఇది రైతులకు ఎంతో ముఖ్యమైన పర్వదినం. వ్యవసాయమే ఆధారమైన మన దేశంలో ఈ కనుము నాడు వ్యవసాయ పరికరాలను చక్కగా అలంకరించడం, పశుసంపదకు పూజలు చేయడం, ఎడ్లబండ్లను రంగురంగుల కాగితాలతో అలంకరించడం, పూజించడం కనబడుతుంది. ఈ పర్వదినం రోజు వ్యవసాయదారులందరూ తమ ఇళ్లల్లో చక్కగా పూజలు నిర్వహించుకొని, ఎడ్లబండ్లపై గ్రామవీధులలో ఊరేగుతారు. ప్రధానకూడళ్లలో ఎడ్లబండ్లను ప్రదర్శనగా ఉంచడం పరిపాటి.

# గొబ్బెమ్మలు..ఆటపాటలు...పిండివంటలు


## సంక్రాంతి సంబరాల్లో అన్నీ ప్రత్యేకమే



భీమవరం,జనవరి 13 : తెలుగు ప్రజలు జరుపుకొనే అతి పెద్ద పండుగ సంక్రాంతి.. ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంత వాసులు ఈ పండుగను నాలుగు రోజుల పాటు చేసుకుంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజునే మకర సంక్రాంతిగా జరుపుతారు. గొబ్బెమ్మలు, భోగి మంటలు, గంగిరెద్దులు, పిండి వంటలు, హరిదాసు కీర్తనలు, రథం ముగ్గులు, కోడి పందేలతో సంబరాలు చేసుకుంటారు. ఈ పండుగ తొలి రోజును 'భోగి'గా, రెండో రోజును 'మకర సంక్రాంతి'గా, మూడో రోజును 'కనుమ' పండగగా పిలుస్తారు. ఇక, నాలుగో రోజును 'ముక్కనుమ' అంటారు. కాగా, ఈ రోజు సూర్యోదయానికి ముందే నిద్రలేచి స్నానాలు చేసిన తర్వాత ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేసుకొని పాతకికి స్వస్తి పలికి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటలల్లో పాత పనికిరాని వస్తువులను, పీడలను వేసి, తమకు ఉన్న అరిష్టాలను తొలగించుకుంటారు. తెల్లవారక ముందే భోగి మంటలతో మొదలుకుని కుటుంబంలో ఆనంద కోలాహలం స్టార్ట్ అవుతుంది. మనలో ఉన్న బద్ధకాన్ని, అశ్రద్ధను, మనసులో ఉన్న చెడును ఈ భోగి మంటలలో వేసి నేటి నుంచి నూతన ఆనంద, ఆప్యాయతలతో ఉన్న జీవితాన్ని ప్రారంభిస్తున్నామని ఆత్మారామునికి ప్రజలు మాట ఇస్తారు. రేగి పండ్లను బదరీఫలం అని కూడా పిలుస్తుంటారు. ఆ పరమ శివుడ్ని ప్రసన్నం చేసుకోవడానికి నారాయణులు బదరికావనంలో ఘోర తపస్సు చేసినప్పుడు.. ఆ సమయంలో దేవతలు వారి తలల మీద బదరీ ఫలాలని కురిపించడంతో.. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా భావించి భోగిపండ్లను పోసే సంప్రదాయం వచ్చిందని చెప్తుంటారు. ఇక, భోగి ముగిశాక సూర్యుడు దక్షిణాయణం నుంచి ఉత్తరాయణంలోకి వస్తాడు. ఆ రోజే మకర రాశిలోకి ప్రవేశిస్తాడు.. సంక్రాంతి సూర్యుడి పండుగ.. కాబట్టి సూర్యుణ్ని పోలిన గుండ్రని రూపం, ఎర్రటి రంగుతో దీనికి అర్కఫలం అనే నామాకరణం వచ్చింది. సూర్య భగవానుడి ఆశీస్సులు పిల్లవాడికి లభించాలనే సూచనగా ఈ భోగిపండ్లను పిల్లలపై పోస్తుంటారు. కౌమర్యంలోకి అడుగు పెట్టడానికి ముందే అంటే.. దాదాపు 12 ఏళ్లలోపు చిన్నారుల తలపై ఈ భోగి పండ్లను పోయవచ్చు అన్నమాట. సూర్యుడు దక్షిణాయనంలో ఉండే చివరి రోజే భోగి పండగా. ఈ రోజు చలి తారస్థాయికి చేరుకుంటుంది. కాబట్టి, భోగిమంటలు వేసుకోమని సంప్రదాయం వచ్చింది. భోగినాటికి ఉధృతంగా ఉండే చలి వల్ల క్రిమికీటకాలు ప్రబలే ఛాన్స్ ఉంటుంది.. కనుక, భోగిమంటలు వాతావరణంలోకి వెచ్చదనాన్ని నింపడంతో.. సంక్రాంతి నాటికి పంట కోతలు పూర్తవడంతో పాటు పొలాల నుంచి పురుగూ పుట్రా కూడా ఇళ్ల వైపుగా వస్తుంటాయి. వీటిని తిప్పికొట్టేందుకు కూడా భోగి మంటలు ఎంతో ఉపయోగపడతాయి. ఇక, భోగి మంట వెనక మరో అంశం కూడా ఉంది. సంక్రాంతి రోజు నుంచి సూర్యుడు ఉత్తరాయణంలోకి అడుగుపెడతాడు. దీంతో ఎండ వేడిలో ఒక్కసారిగా చురుకుదనం స్టార్ట్ అవుతుంది. పరిసరాలలోని ఉష్ణోగ్రతలలో ఒక్కసారిగా వచ్చే ఈ మార్పుని తట్టుకునేందుకు శరీరం ఇబ్బందికి గురైతుంది. దీంతో జీర్ణ సంబంధమైన సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. భోగి మంటలతో రాబోయే మార్పుకి శరీరాన్ని రెడీ చేసినట్లవుతుంది. ఇక్కడ మనం ఒక విషయం గమనించాలి.. భోగి మంటలు కేవలం చలి మంటలే కాదు.. అగ్ని దేవుడిని ఆరాధించుకునే ఒక సందర్భం కూడా.. కాబట్టి భోగిమంటలు వేసుకునేందుకు పెద్దలు కొన్ని సూచనలు చేశారు. హోమాన్ని ఎంత పవిత్రంగా రాజేస్తామో భోగి మంటను కూడా అంతే పవిత్రంగా ప్రారంభించాలట. ఇందుకోసం సూర్యాదయానికి ముందే నిద్రలేచి స్నానం చేసి.. శుచిగా ఉన్న వ్యక్తి చేతనే భోగి మంటని వెలిగింప చేయాలి.. అది కూడా కర్పూరంతో వెలిగిస్తే చాలా మంచిదని చెబుతారు.

# మకర సంక్రాంతితో ఉత్తరాయణం ప్రారంభం

## పుణ్యాకార్యాలకు ఆరోజు మంచిదని నమ్మకం



తిరుమల,జనవరి13 : హిందువుల పండుగలలో ముఖ్యమైనది..తెలుగువారికి అతి పెద్ద పండుగ మకర సంక్రాంతి. ఈ రోజు సూర్యుడు తన దిశను దక్షిణం వైపు నుంచి ఉత్తరం వైపు మార్చుకుంటాడు. ఉత్తరాయణం మొదలయ్యే ఈ సమయం దేవతలకు రాత్రి పూర్ఖై సూర్యోదయం అయ్యే సమయం. దేవతలు నిద్రలేచే ఈ సమయాన్నే ఉత్తరాయణ పుణ్యకాలం అంటారు. ఇంత విశేషమైన రోజు చేసే స్నానం, దానం అనంత ఫలితాన్ని అందిస్తాయి. ఈయేడు మకర సంక్రాంతి జనవరి 14 మంగళవారం వచ్చింది. ఈ రోజు స్నానం, దానం చేసేందుకు పుణ్యకాలంగా భావిస్తారు. జనవరి 14 మంగళవారం మకర సంక్రాంతి - ఉత్తరాయణం ప్రారంభం కానుంది. పాడ్యమి తిథి - మంగళవారం రాత్రి 3.28 నిముషాలవరకూ ఉంది..అంటే తెల్లవారితే బుధవారం శ్రీరామచంద్రుడి నక్షత్రం అయిన పునర్వసు ఉదయం 10.52 వరకు ఉంది. మృత ఘడియలు ఉదయం 8.28 నుంచి 10.03 వరకు ఉన్నాయి తిరిగి రాత్రి తెల్లవారుజామున 4.43 నుంచి 6.20వరకు ఉంటాయి. దుర్మూహూర్తం ఉదయం 8.51 నుంచి 9.35 వరకు తిరిగి రాత్రి 10.49 నుంచి 11.41 వరకు ఉంటుంది. సూర్యోదయం ఉదయం 6.38 ,సూర్యాస్తమయం సాయంత్రం 5.40

సూర్యోదయానికి ముందే స్నానమాచరించి.. సూర్యభగవానుడికి అర్ఘ్యం విడిచిపెడతారు. వర్జ్యం, దుర్మూహూర్తం లేని సమయంలో పెద్దలకు తర్పణాలిస్తారు. పెద్దలను పూజిస్తారు. మకర సంక్రాంతి రోజు పెద్దలను పూజించాల్సిన పుణ్యకాలం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు ఉంటుందని

చెబుతున్నారు. దేశవ్యాప్తంగా మకర సంక్రాంతిని విశేషంగా జరుపుకుంటారు. వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో , విభిన్న సంప్రదాయాలను అనుసరించి పండుగ చేసుకుంటారు. ఈ రోజు పిండివంటలు ఇరుగు పొరుగు పంచుకుంటారు. శక్తికొలది దానాలు చేస్తారు. చలికాలం కావడంతో దుప్పట్లు, దుస్తులు దానం చేస్తారు. వీటితో పాటూ పిండి వంటలు, నువ్వులు, లడ్డూలు పంచిపెడతారు. ఏడాది మకర సంక్రాంతికి ఓ రోజు ముందు భోగి నుంచి కుంభమేళా ప్రారంభమవుతోంది. సంక్రాంతి పర్వదినం, కుంభమేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో స్నానమాచరించేందుకు భక్తులు పోటీపడతారు. సాధారణంగా సంక్రాంతి రోజు నదీస్నానం ఉత్తమం.. అత్యంత పవిత్రంగా భావించే కుంభమేళా జరిగే ప్రదేశాల్లో నదీస్నానం ఆచరించడం మరింత పుణ్యఫలం అని పండితులు చెబుతున్నారు. మకర సంక్రాంతి రోజు సూర్య భగవానుడు తన దిశను మార్చునే సమయంలో శని దేవుడి గృహంలో సంచరిస్తాడని చెబుతారు. సూర్యుడి తనయుడు శని. మకర సంక్రాంతి రోజు శనిని పూజించడం ద్వారా గ్రహదోషాలు తొలగిపోతాయని..అందుకే ఈ రోజు నదీ స్నానం ఆచరించిన తర్వాత సూర్యుడికి అర్ఘ్యం ఇవ్వడంతో పాటూ శని భగవానుడిని స్మరించాలని చెబుతారు. నువ్వులు దానం చేయడం, నువ్వులతో చేసిన పిండివంటలు పంచిపెట్టడం ఈ కోవకే చెందుతుంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
14 జనవరి
2025






## విరాట్‌కు ఆ మ్యాచ్ గుర్తు చేయండి చాలు..
# మళ్లీ చెలరేగిపోతాడు

### షోయబ్ అక్తర్





ఫామ్‌తో ఇబ్బంది పడుతోన్న విరాట్ కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీలో చెలరేగాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ టోర్నీ ప్రారంభం కానుంది. భారత్ తన తొలి మ్యాచ్‌ను పాకిస్థాన్‌తో దుబాయ్ వేదికగా ఫిబ్రవరి 23న ఆడనుంది. ఈ క్రమంలో పాక్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. విరాట్ కోహ్లీ మళ్లీ ఫామ్‌లోకి రావాలంటే.. పాక్‌పై మెల్‌బోర్న్ ఇన్నింగ్స్‌ను గుర్తు చేస్తే సరిపోతుందని వ్యాఖ్యానించాడు. అదే అతడికి మేలుకొలుపు అవుతుందని తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2022 ఎడిషన్‌లో చివరి బంతి వరకూ క్రీజ్‌లో ఉండి పాక్‌పై భారత్‌ను గెలిపించాడు. ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే ఫార్మాట్‌లో జరగనుంది. "మీరు విరాట్ కోహ్లీలోని బ్యాటర్‌ను నిద్రలేపాలంటే.. పెద్దగా కష్టపడక్కర్లేదు. పాకిస్థాన్‌తో మెల్‌బోర్న్ వేదికగా ఆడిన మ్యాచ్‌ను గుర్తు చేస్తే చాలు. అతడు ఆ మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. చివరి వరకూ ఉండి టీమ్‌ఇండియాను గెలిపించాడు. ఇప్పుడు పాకిస్థాన్ తరఫున బాబర్ అజామ్ ఆ పాత్ర పోషిస్తాడని అనుకుంటున్నా. ఓపెనర్ సైమ్ ఆయుబ్ గాయపడటం దురదృష్టకరమే. ఫఖర్ జమాన్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభిస్తాడని భావించా. వారిద్దరి ఓపెనింగ్ విధ్వంసంగా ఉంటుంది. భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్‌లో ఎవరు గెలుస్తారని చెప్పడం కష్టమే. ఇరు జట్లూ ఫేవరెట్లే. దుబాయ్ వేదికగా ఈ మ్యాచ్ కావడంతో మరింత ఉత్కంఠగా మారనుంది.

అయితే, 2021 టీ20 ప్రపంచకప్‌లో పాక్ పది వికెట్ల తేడాతో భారత్‌పై గెలిచింది. కాబట్టి, ఈసారి కూడా మేం గెలవాలని ఆశిస్తున్నా. అయితే, టీమ్‌ఇండియా విషయంలో ఏమాత్రం నిర్లిప్తత చూపించినా భారీ మూల్యం ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని అక్తర్ తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2022 టోర్నీలో భారత్ – పాకిస్థాన్ మ్యాచ్ చివరి బంతి వరకూ ఉత్కంఠగా సాగింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 159 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఓపెనర్లు రోహిత్ (4), కేఎల్ రాహుల్ (4) విఫలమైనప్పటికీ.. వన్‌డౌన్‌లో వచ్చిన విరాట్ కోహ్లీ (82లి) ఆఖరి బంతి వరకూ క్రీజ్‌లో ఉన్నాడు. హార్దిక్ పాండ్య (40) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఓ వైపు వికెట్లు పడినా పాక్ బౌలర్లకు కోహ్లీ కొరకరాని కొయ్యలా మారాడు. పాక్ బౌలర్లూ రాణించడంతో భారత్ ఛేదన కష్టంగా మారింది. కానీ, విరాట్ మాత్రం పట్టువదల్లేదు. భారత్ కూడా సరిగ్గా 20 ఓవర్లలో 160 పరుగులు చేసి విజయం సాధించింది.



## గ్రెగ్ ఛాపెల్‌తో కుర్రాళ్లకు మంచి జరిగినా..
# జట్టు వాతావరణం దెబ్బతింది: ఉతప్ప

భారత క్రికెట్ చరిత్రలో 2007 వన్డే ప్రపంచ కప్ పరాభవం ఎప్పటికీ మరిచిపోలేం. కనీసం నాకౌట్‌కు కూడా చేరుకోలేక గ్రూప్ స్టేజ్‌లో ఇంటిముఖం పట్టింది. అప్పుడు ప్రధాన కోచ్‌గా వచ్చిన గ్రెగ్ ఛాపెల్ అసంబద్ధ నిర్ణయాలతో టీమ్‌ఇండియాలో భారీ కుదుపులు వచ్చాయి. సౌరభ్ గంగూలీతో పాటు సీనియర్ల ఆగ్రహం ఎదుర్కొని కోచ్ పదవి నుంచి దిగిపోవాల్సి వచ్చింది. తన సొంత ఎజెండాను అమలు చేసి.. డ్రెస్సింగ్ రూమ్‌లో ఏం జరుగుతుందనేది లీక్ చేస్తూ ఉండేవాడని భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప వ్యాఖ్యానించాడు. నిత్యం వివాదాస్పద నిర్ణయాలతో వార్తల్లో నిలిచేవాడని గుర్తు చేసుకున్నాడు. క్రికెట్ అభిమానుల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు రావడంతో ప్రధానకోచ్ పదవికి రాజీనామా చేశాడని.. అప్పటికే జట్టు వాతావరణం చెడిపోయిందని ఉతప్ప తెలిపాడు. "గ్రెగ్ ఛాపెల్ తన సొంత నిర్ణయాలను జట్టుపై రుద్దేవాడు. ఆస్ట్రేలియా మైండ్‌సెట్‌తోనే కోచింగ్ ఇచ్చేవాడు. దీంతో జట్టులోని వాతావరణం పూర్తి చెడిపోయింది. మేమైతే ఆసీస్‌లో ఇలా చేసేవాళ్లం.. అలా చేసేవాళ్లమని చెబుతూ ఉంటాడు. నాకు తెలిసి అతడికి భారత సంప్రదాయమంటే గౌరవమే లేదు. ఇక్కడా ఆసీస్ కల్చర్‌ను తీసుకురావాలని చూశాడు. అతడిలో మరో చెడ్డ గుణం ఉంది. ఛాపెల్ అనుకున్న విధంగా ప్రణాళికలు పారకపోతే.. డ్రెస్సింగ్ రూమ్ సమాచారాన్ని లీక్ చేసేవాడు. అది ఆటగాళ్లపై ప్రభావం చూపేది. సీనియర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొన్నాడు. ఎక్కడ నుంచో వచ్చి.. కనీసం సమాచారం ఇవ్వకుండానే తలపై రుద్దేవాడని వారు భావించారు. సీనియర్లు ఇష్టపడటం లేదనే విషయం ఛాపెల్‌కూ అర్థమైంది" అని ఉతప్ప వెల్లడించాడు.

### మాకు మద్దతు ఇచ్చేవాడు..

"సీనియర్లతో పోలిస్తే కుర్రాళ్లకు గ్రెగ్ ఛాపెల్ మద్దతుగా నిలిచేవాడు. ట్రైనింగ్‌ను బలోపేతం చేయాలని భావించినప్పుడు సీనియర్ల నుంచి వ్యతిరేకత వచ్చింది. కానీ మా యువ క్రికెటర్లకు సాయం చేసేవాడు. నేను అప్పుడే జట్టులోకి ఎంట్రీ ఇచ్చా. కాబట్టి, గ్రెగ్‌లాంటి కోచ్ నా వరకు చాలా సాయపడ్డాడు. భారత్ కోసం ఆడాలనే కలతో అడుగు పెట్టిన నేను జట్టు కోసం విజయం సాధించాలని కోరుకున్నా. కనీసం ఒక్క వరల్డ్ కప్‌లోనైనా భాగస్వామిగా ఉండాలని భావించా. ఆ కల టీ20 ప్రపంచ కప్‌తో తీరింది" అని వ్యాఖ్యానించాడు.



## యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్
# కెప్టెన్‌గా అవకాశం?

భవిష్యత్తులో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ బాధ్యతలు తీసుకుంటాడా? అంటే సోషల్ మీడియా వేదికగా అవుననే సమాధానం వినిపిస్తోంది. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా దారుణంగా విఫలవడంతో జట్టును పూర్తిగా ప్రక్షాళన చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ముఖ్యంగా సీనియర్ క్రికెటర్లకు వీడ్కోలు పలికి యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలని అభిమానులు, మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా రిటైర్మెంట్ ప్రకటిస్తారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ శర్మ అయితే ఆసీస్ పర్యటనలోనే రిటైర్మెంట్ ప్రకటిస్తారని కూడా ప్రచారం జరిగింది. కానీ ఆ వార్తలను అతను ఖండించాడు. అయితే ఆదివారం ఆసీస్ పర్యటనపై బీసీసీఐ నిర్వహించిన సమీక్ష సమావేశానికి రోహిత్ శర్మ హాజరయ్యాడు. మరికొంత కాలం టెస్టుల్లో కెప్టెన్‌గా కొనసాగుతానని, ఆలోపు కొత్త కెప్టెన్ ఎంపికపై కసరత్తు చేయాలని సూచించినట్లు వార్తలు వచ్చాయి. టీమిండియాకు మరో 6 నెలల పాటు టెస్ట్ సిరీస్‌లు లేవు. ఫిబ్రవరిలో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుండగా.. అనంతరం ఐపీఎల్ ప్రారంభం కానుంది. జూన్‌లో టీమిండియా ఐదు టెస్టుల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగుతాడనిపిస్తోంది. రోహిత్ వారసుడిగా బుమ్రాకు సారథ్య బాధ్యతలు కట్టబెట్టడంపై ఏకాభిప్రాయం కుదరట్లేదని తెలుస్తోంది. బుమ్రా తరుచూ ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతుండటంతో అతని కెరీర్ ఎంత కాలం పొడిగించుకోగలడన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలోనే భవిష్యత్తు సారథి ఎవరా? అనేది కూడా ఈ సమావేశంలో బీసీసీఐ చర్చించినట్లు తెలుస్తోంది. బుమ్రాకు కెప్టెన్సీ ఇస్తే వర్క్ లోడ్ ఎక్కువవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే సెలెక్షన్ కమిటీ రిషభ్ పంత్ పేరును ఫ్యూచర్ కెప్టెన్‌గా ప్రతిపాదించిందని సమాచారం. అయితే గంభీర్ అనూహ్యంగా యశస్వి జైస్వాల్ పేరు ప్రతిపాదించాడట. ఇప్పటి వరకు అయితే ఈ విషయంలో ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. గంభీర్ సూచనలను సెలెక్షన్ కమిటీ పట్టించుకుంటుందా? లేదా? అనేది కాలమే నిర్ణయించాలి. యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా టెస్టుల్లో అదరగొడుతున్నాడు.

# కొత్త కెప్టెన్సీపై కోచ్, చీఫ్ సెలక్టర్ మధ్య విభేదాలు

### నూతన సారథి ఎవరనే విషయంపై తీవ్రంగా చర్చ



టీమిండియా కొత్త కెప్టెన్ ను ఎంపిక చేసే విషయంలో ప్రధాన హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మధ్య విభేదాలు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ విషయం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రోహిత్ శర్మ తర్వాత అతడి వారసుడిగా బుమ్రాకు పూర్తి స్థాయి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తారని మొదట ప్రచారం సాగింది. కానీ తాజా రివ్యూ మీటింగ్ లో... బుమ్రా తరుచూ గాయాలబారిన పడుతుండటం వల్ల అతడిని ఎంపిక చేసే విషయమై కొంతమంది విముఖత చూపారట. దీంతో అతడికి వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించాలని అనుకుంటున్నారట. ఈ క్రమంలోనే లాంగెస్ట్ ఫార్మాట్ లో కెప్టెన్ గా రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ పేర్లను పరిశీలిస్తున్నారని ప్రచారం మొదలైంది. అయితే ఇదే సమయంలో కెప్టెన్ ఎంపిక విషయమై అగార్కర్ రిషభ్ పంత్ పేరును సూచింగగా, గంభీర్ యంగ్ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ పేరును సూచించాడని తెలిసింది. ఇప్పుడు ఇదే అంశం అగార్కర్, గంభీర్ నేతృత్వంలోని సెలెక్టర్స్, కోచింగ్ స్టాఫ్ మధ్య విభేదానికి దారి తీసిందని ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. టెస్ట్ కెప్టెన్సీతో పాటు వన్డే కెప్టెన్సీపై కూడా చర్చలు సాగుతున్నాయట. టీ20 కెప్టెన్ గా ఉన్న సూర్యకుమార్ యాదవ్ నే వన్డే కెప్టెన్ గా ఎంపిక చేయాలనే వాదనలు వినిపిస్తున్నాయట. కానీ వన్డేల్లో సూర్యకుమార్ ఆశించిన స్థాయిలో ప్రదర్శన చేయట్లేదని, అందుకే సూర్యకు వన్డే బాధ్యతను అప్పగించడం సరికాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని సమాచారం అందింది.

# ఈ సారి పాక్ చేతిలో భారత్‌కు ఓటమి తప్పదు

### పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభానికి ముందే భారత జట్టును పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్ హెచ్చరించాడు. ఈ సారి పాకిస్థాన్ జట్టు చేతిలో భారత్‌కు ఓటమి తప్పదని అభిప్రాయపడ్డాడు. ఇటీవల పరిమిత ఓవర్ల క్రికెట్‌లో పాకిస్థాన్ మెరుగ్గా రాణిస్తుందని, వరుస విజయాలతో జోరు మీద ఉందని తెలిపాడు. మరోవైపు భారత్ పేలవ ప్రదర్శనతో చతికిలపడిందని, తీవ్ర ఒత్తిడిలో ఉందన్నాడు. ఈ క్రమంలోనే భారత్‌పై పాకిస్థాన్ పై చేయి సాధిస్తుందని అంచనా వేసాడు. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో మహమ్మద్ అమీర్ సంచలన బౌలింగ్‌తో భారత్ పతనాన్ని శాసించాడు. అయితే గత రెండేళ్లుగా ఐసీసీ టోర్నీల్లో పాకిస్థాన్ దారుణంగా విఫలమైంది. ఆసియా కప్ 2023, వన్డే ప్రపంచకప్ 2023తో పాటు టీ20 ప్రపంచకప్ 2024ల్లో ఘోర పరాజయాలను చవిచూసింది. దాంతో ఆ జట్టులో తీవ్ర మార్పులు జరిగాయి. కెప్టెన్లు, కోచ్‌లు మారారు. ప్రస్తుతం పరిమిత ఓవర్లలో పాకిస్థాన్ జట్టును వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్ నడిపిస్తున్నాడు. అతను సారథ్య బాధ్యతలు చేపట్టిన తర్వాత పాక్ మళ్లీ విజయాల బాట పట్టింది. ఆస్ట్రేలియా గడ్డపై వన్డే సిరీస్ గెలిచిన పాక్.. సౌతాఫ్రికా పర్యటనలో మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. మరోవైపు గత మూడు నెలల్లో భారత్ ఘోర పరాజయాలను చవిచూసింది. శ్రీలంకతో మూడు వన్డేల సిరీస్ కోల్పోవడంతో పాటు.. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయ్యింది. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 1-3తో కోల్పోయింది. దాంతో టీమిండియాపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇదే అంశాన్ని ప్రస్తావించిన మహమ్మద్ అమీర్.. ప్రస్తుతం భారత్ తీవ్ర ఒత్తిడిలో ఉందని, పాకిస్థాన్‌కు కలిసొచ్చే అంశమని అభిప్రాయపడ్డాడు. 'ఇటీవల పాకిస్థాన్ అద్భుతంగా ఆడుతోంది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాలను వారి సొంతగడ్డపై ఓడించింది. ఇదే పాక్ బలాన్ని తెలియజేస్తోంది. ముఖ్యంగా ఓవర్‌సీస్ కండిషన్స్‌లో పాకిస్థాన్‌కు తిరుగులేదు. ఇటీవల పాకిస్థాన్ జట్టు ప్రదర్శనను పరిగణలోకి తీసుకుంటే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌పై పై చేయి సాధిస్తోందని అనిపిస్తోంది. అయితే మెగాటోర్నీల్లో టీమిండియానే ఎప్పటికీ నా ఫేవరేట్. కానీ ఈసారి టీమిండియా తీవ్ర ఒత్తిడిలో ఉంది. వరుస పరాజయాలతో తీవ్ర విమర్శలను ఎదుర్కొంటుంది. జస్‌ప్రీత్ బుమ్రా కూడా అందుబాటులోకి లేకపోతే భారత్ మరిన్ని కష్టాలను ఎదుర్కోనుంది. భారత్ తరఫున అతనే టాప్ బౌలర్. టీమిండియా పేస్ విభాగాన్ని ముందుండి నడిపించేవాడు. అతను లేకపోతే భారత బౌలింగ్ బలం 40–50 శాతం తగ్గనుంది.'అని మహమ్మద్ అమీర్ చెప్పుకొచ్చాడు. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా అసాధారణ ప్రదర్శన కనబర్చిన విషయం తెలిసిందే. 9 ఇన్నింగ్స్‌ల్లో 32 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. విదేశాల్లో ఓ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. అయితే ఈ సిరీస్ ఆఖరి టెస్ట్‌లో బుమ్రా వెన్ను నొప్పితో బాధపడ్డాడు. ప్రస్తుతం ఈ గాయం తీవ్రత ఎక్కువగా ఉందని, ఛాంపియన్స్ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌లకు అతను దూరంగా ఉండే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమవ్వగా.. భారత్ –పాక్ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరగనుంది.



# 8 ఏళ్ల తర్వాత టీమిండియాలోకి రీఎంట్రీ?

దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న పలువురు స్టార్ ప్లేయర్లు త్వరలో ఇంగ్లండ్‌తో జరిగే టీ20 సిరీస్‌లోనూ తమదైన ముద్ర వేయనున్నారు. అయితే, ఈ టోర్నమెంట్‌లో వరుసగా నాలుగు సెంచరీలతో సహా మొత్తం 5 సెంచరీలు చేసిన ఆటగాడు కూడా ఉన్నాడు. అయినప్పటికీ అతనికి టీమిండియాలో అవకాశం లభించలేదు. ఈ ఆటగాడి పేరు కరుణ్ నాయర్. వన్డే, టీ-20 జట్లులో అతను చోటు దక్కించుకోలేకపోయాడు. అయితే, అతనికి అర్హమైన భారత టెస్ట్ జట్టులో అతను ఖచ్చితంగా అవకాశం పొందాలని నమ్ముతున్నారు. విజయ్ హజారే ట్రోఫీలో నిలకడగా రికార్డు బద్దలు కొట్టిన తర్వాత, నాయర్ బీసీసీఐ, టీమిండియా తలుపులు తట్టాడు. కరుణ్ నాయర్ టీమిండియా తరపున ఆడాడు. అతను చివరిసారిగా 2017లో టీమిండియా తరపున ఆడాడు. అయితే, ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి తరుణంలో, జట్టుకు కరుణ్ నాయర్ లాంటి బ్యాట్స్‌మెన్ అవసరం. ఇటీవల ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌పై టీమిండియా ప్రదర్శన చాలా అవమానకరంగా ఉంది. జట్టు బ్యాటింగ్‌లో డెప్త్ ఉన్నప్పటికీ.. బ్యాట్స్‌మెన్ ఫ్లాప్ అయ్యారు. రోహిత్, విరాట్ లాంటి పెద్ద దిగ్గజాలు కూడా పరుగులు చేయలేదు. ఇలాంటి తరుణంలో దేశవాళీ క్రికెట్‌లో సెంచరీల మీద సెంచరీ చేస్తున్న కరుణ్ టీమ్ ఇండియాకు ఊరట కలిగించవచ్చు. అయితే, అతని అదృష్టానికి సెలక్టర్ల మద్దతు కావాల్సి ఉంటుంది. నాయర్ టీమిండియాకు తిరిగి రావాలని తహతహలాడుతున్నాడు. డిసెంబర్ 2022లో, అతను సోషల్ మీడియాలో 'డియర్ క్రికెట్, నాకు మరో అవకాశం ఇవ్వండి' అంటూ ఒక పోస్ట్‌లో రాసుకొచ్చాడు విజయ్ హజారే ట్రోఫీలో కరుణ్ నాయర్ తన బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు. వన్డే ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ దేశవాళీ టోర్నీలో కరుణ్ నిన్న (జనవరి 12) మరో సెంచరీ (122 పరుగులు) సాధించాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు వరుసగా 4 సెంచరీలతో కలిపి మొత్తం 5 సెంచరీలు సాధించాడు. అంతకుముందు, అతను జనవరి 3న యూపీపై 112, డిసెంబర్ 31న తమిళనాడుపై 111, డిసెంబర్ 28న చండీగఢ్‌పై 163, డిసెంబర్ 26న ఛత్తీస్‌గఢ్‌పై 44 నాటౌట్, జమ్మూ %౭% కాశ్మీర్‌పై 112 పరుగుల అజేయ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. టెస్టు క్రికెట్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి దిగ్గజాలు కూడా చేయలేని ఫీట్ కరుణ్ నాయర్ సాధించాడు. నాయర్ తన కెరీర్‌లో 6 టెస్టులు ఆడాడు. అతను చివరిసారిగా 2017లో టీమిండియా తరపున మైదానంలోకి వచ్చాడు. ఇంగ్లండ్‌పై ట్రిపుల్ సెంచరీ చేయడం ద్వారా కరుణ్ వెలుగులోకి వచ్చాడు. 2016లో చెన్నైలో జరిగిన టెస్టులో ఇంగ్లండ్ బౌలర్లపై తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. కరుణ్ 381 బంతుల్లో అజేయంగా 303 పరుగులు చేశాడు. ఇందులో 32 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. కరుణ్ కి ఇది మూడో టెస్ట్. అయినప్పటికీ, అతని టెస్ట్ కెరీర్ 6 మ్యాచ్‌లకే పరిమితమైంది.

మంగళవారం
14 జనవరి
2025

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News








## క్రేజీ బ్యూటీ కాళ్లు పట్టి లాగుతున్నారు

రంగుల ప్రపంచం ఒక పాము నిచ్చెనల ఆట. ఈ ఆటలో ఎవరు బాగా ఆడగలరో ఎవరూ నిర్ణయించలేరు. కొన్నిసార్లు కాలం నిర్ణయిస్తుంది. ప్రతిభ, లక్ కలిసొస్తే కొందరు స్టార్లు తమకు నచ్చిన విధంగా ఆడగలరు. కానీ ఎవరు ఎంతగా ఆడినా ఎదిగేవాళ్లను కాళ్లు పట్టి లాగే పాముల్ని సమర్థంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పుడు అలాంటి ఒక దశలో ఉంది ట్రిప్తి దిమ్రీ. ఈ బ్యూటీ ఏడెనిమిదేళ్లుగా పరిశ్రమలో ఉన్నా రణబీర్ లాంటి పెద్ద హీరోతో యానిమల్ లో నటించాకే తనకు పరిస్థితులు అనుకూలంగా మారాయి. యానిమల్ బ్లాక్ బస్టర్ అవ్వడం, ఆ చిత్రంలో తన పాత్రకు గుర్తింపు దక్కడంతో వరుసగా అరడజను పైగానే సినిమాలకు ఈ బ్యూటీ సంతకాలు చేసింది. వీటిలో కొన్ని సెట్స్ పై ఉన్నాయి. ఆషిఖి 3, ధడక్ 2 లాంటి సీక్వెల్ చిత్రాల్లో ట్రిప్తీ నటిస్తోంది. ఒకవేళ ఈ రెండు సినిమాలు విజయం సాధిస్తే తన రేంజ్ మరింతగా ఎదుగుతుంది. కానీ ఇంతలోనే ఈ బ్యూటీ కాళ్లు పట్టి లాగేవాళ్లు రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా ఆషిఖి 3 నుంచి ఈ భామ వైదొలిగిందని ఒక పుకార్ షికార్ చేసింది. ఇది ఎదిగే సమయంలో నెగెటివ్ ప్రచారం. దీనివల్ల చాలా డ్యామేజ్ జరుగుతుంది. కానీ అదృష్టవశాత్తూ దర్శకుడు అనురాగ్ బసు దీనిని ఖండించారు. తన పాత్రను దాచడం వల్ల అంతగా పబ్లిసిటీ రాలేదని కూడా అన్నారు. ఆషిఖి 3 ఈ ఏడాదిలోనే విడుదల కానుంది. అలాగే ధడక్ 2లోను ట్రిప్తీ నటిస్తోంది. వీటితో పాటు ట్రిప్తీకి ఇతర ఆఫర్లు ఉన్నాయి. కానీ నెగెటివ్ ప్రచారం కారణంగా కొన్నిసార్లు పెద్ద డ్యామేజ్ జరిగే అవకాశం ఉంది. కానీ దీనిని యువనటి సమర్థంగా తిప్పి కొడుతుందేమో చూడాలి.

## పవన్ కళ్యాణ్ సినిమాతో ఉన్న కాంట్రాక్ట్ వల్లే వేరే సినిమాలు చెయ్యట్లేదు..

### నిధి అగర్వాల్

నిధి అగర్వాల్ తెలుగులో సవ్యసాచి సినిమాతో ఎంట్రీ ఇచ్చి అనంతరం మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్, హీరో.. సినిమాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించింది. తమిళ్ లో కూడా కొన్ని సినిమాలు చేసింది. అయితే నిధి పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమా ఒప్పుకున్న తర్వాత ఏ సినిమాని ఓకే చేయలేదు. ఇటీవల నిధి ప్రభాస్ రాజాసాబ్ సినిమాలో నటిస్తున్నట్టు మూవీ యూనిట్ ప్రకటించారు. అయితే కరోనా ముందే 2019 లోనే హరిహర వీరమల్లు సినిమాకు నిధి అగర్వాల్ ఓకే చెప్పింది. అప్పట్నుంచి రీసెంట్ గా రాజాసాబ్ వరకు ఏ సినిమా ఓకే చేయకపోవడంపై గతంలో పలు వార్తలు వచ్చాయి. ఆల్మోస్ట్ 5 ఏళ్ళు నిధి ఒకే ప్రాజెక్టు పై ఉండాల్సి వచ్చింది. తాజాగా నిధి అగర్వాల్ ఓ ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ దీనిపై క్లారిటీ ఇచ్చింది. నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. నేను లాక్ డౌన్ ముందే హరిహర వీరమల్లు సినిమాకు సైన్ చేశాను. పవన్ కళ్యాణ్ సర్ పాలిటిక్స్ తో బిజీగా ఉన్నారు కాబట్టి ఆయన షూటింగ్ కి డేట్స్ ఇచ్చినప్పుడు నేను కూడా ఇవ్వాలని, కాబట్టి సినిమా అయ్యేంతవరకు వేరే సినిమా ఒప్పుకోకూడదని కాంట్రాక్ట్ మీద సైన్ చేశాను. కానీ ఆ సినిమా ఆల్మోస్ట్ 4 ఇయర్స్ పట్టింది. ఈ గ్యాప్ లో చాలా సినిమాలు వచ్చాయి కానీ ఆ కాంట్రాక్టు వల్లే వేరే ఏ సినిమా ఒప్పుకోలేదు. ప్రభాస్ రాజాసాబ్ సినిమా రావడంతో ఆ సినిమా వదులుకోకూడదు అని హరోహర వీరమల్లు మూవీ టీమ్ తో మాట్లాడి, రిక్వెస్ట్ చేసి, షూటింగ్స్ కి క్లాష్ రానివ్వను అని చెప్పి రాజాసాబ్ సినిమాకు ఓకే చెప్పాను. కానీ అనుకోకుండా రెండు షూటింగ్స్ ఒకేసారి రావడంతో కొన్ని రోజులు డబల్ షిఫ్ట్ చేశాను. ఒకే రోజు విజయవాడ, హైదరాబాద్ లో షూటింగ్స్ చేసిన రోజులు ఉన్నాయి. అది నా కాంట్రాక్టు కాబట్టి, నేను ఒప్పుకొనే సంతకం పెట్టాను కాబట్టి దీనిపై ఎవర్ని అనలేను. కొన్ని ఛాన్సులు పోవడం వల్ల బాధపడ్డాను కానీ ఈ సినిమాలు పెద్ద సినిమాలు, ఎదురుచూసిన దానికి ఫలితం ఉంటుంది అని తెలిపింది.



## త్రినాథరావు కామెంట్స్.. మొత్తానికి క్లారిటీ ఇచ్చిన అన్షు

టాలీవుడ్‌లో ఇటీవల జరిగిన మజాకా టీజర్ లాంచ్ కార్యక్రమం వివాదాలకు ఫోకస్ గా మారింది. దర్శకుడు త్రినాథరావు నక్కిన అన్షు శరీరాకృతి గురించి చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనపై ప్రేక్షకులు, నెటిజన్లు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తుండగా, తాజాగా నటి అన్షు స్పందించి అన్ని అభ్యంతరాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరారు. సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని వెల్లడించిన అన్షు, త్రినాథరావు నక్కిన గురించి ఎంతో గౌరవంగా మాట్లాడారు. “త్రినాథరావు గారు నన్ను కుటుంబ సభ్యురాలిగా భావించారు. టాలీవుడ్‌లో నా రెండవ ఇన్నింగ్స్‌కి ఆయన వంటి దర్శకుడు ఉండడం అదృష్టంగా భావిస్తున్నాను” అంటూ అన్షు తన మాటల్లో దర్శకుడిపై ఉన్న గౌరవాన్ని తెలియజేశారు. ఈ వ్యాఖ్యలతో త్రినాథరావుపై ఉన్న వివాదానికి ఆమె తన శైలిలో ముగింపు పలకాలని యత్నించారు.

అన్షు ఇలాంటి సందర్భంలో ఎంతో ఓర్పుతో వ్యవహరించడం అభిమానులకు కూడా ఆకట్టుకుంది. ఈ వివాదంపై నటి ఈ విధంగా స్పందించడం చాలా మందికి హర్షం కలిగించింది. మజాకా టీజర్‌పై తాను ఎంతో ఆశలు పెట్టుకున్నానని, సంక్రాంతి శుభాకాంక్షలతో పాటు సినిమా విజయాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. ఇటీవల టీజర్ లాంచ్ సందర్భంగా, త్రినాథరావు చేసిన వ్యాఖ్యలు అనేక విమర్శలకు దారితీశాయి. దర్శకుడు తాను అనవసరంగా మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పినప్పటికీ, ఈ వివాదం ఎక్కువ చర్చకు దారితీసింది. అయితే, అన్షు తన అభిప్రాయంతో ఈ వివాదాన్ని ముగించేందుకు ప్రయత్నించడాన్ని పరిశ్రమ ప్రముఖులు ప్రశంసిస్తున్నారు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986